ప్రజల మాట ప్రగతి బాట

బెల్లంపల్లి నియోజకవర్గం

# భూ కబ్జాలు నిరూపిస్తే..పోటీ నుంచి తప్పకుంటా

- వినోద్ డబ్బుల బలం ఉంటే నాకు ప్రజల ఆశీర్వాదం ఉన్నది
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య
- పదివేల మంది మహిళలతో ర్యాలీ

బెల్లంపల్లి, నవంబర్ 28: తాను భూ కబ్జాలు చేసినట్లు నిరూపించినట్లయితే ఈనెల 30న ఎన్నికల పోటీ నుంచి తప్పుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజు కాంటా చౌరస్తాలో నిర్వహించిన రోడుషోకు పట్టణంలోని నలువైపులా నుంచి వచ్చిన మహిళలతో బజార్ ఏరియా గులాబీమయం అయింది. కన్నాల ఫైఓవర్ బ్రిడ్జి నుంచి వార్డుల వారీగా ప్రారంభమైన ర్యాలీలో పదివేల మంది మహిళలు పాల్గొన్నారు. రోడ్ షోలో ఆయన ఎంపీ వెంకటేష్‌నేతకానితో కలిసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక గుంట కబ్జా చేశానని నిరూపిస్తే బెల్లంపల్లి కాంటా చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ముక్కు నేలకు రాసుకుంటానని ప్రకటించారు. నిరూపించకపోతే గడ్డం వినోద్, ఆయన అనుచరులు ముక్కునేలకు రాసుకుంటారా అని ప్రశ్నించారు.

నియోజకవర్గంలో పూర్తిగా అభివృద్ధి పనులు చేశాను, మిగిలిన పెండింగ్ పనులను గెలిచిన తర్వాత పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. వంద పడకల దవాఖాన, సింగరేణి స్థలాల్లో నివాసం ఏర్పరుచుకున్న వారికి పట్టాలు ఇచ్చి యాజమాన్యపు హక్క కల్పించామని గుర్తు చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని కాంగ్రెస్ నాయకులు కోర్టులో కేసు వేసి అడ్డుకున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత తనను జైలుకు పంపిస్తానని చెబుతున్న వినోద్ క్రికెట్ అసోసియేషన్‌లో రూ. 300 కోట్లు స్కాం చేశారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే టికెట్ రాకుండా డబ్బు, ఇతర నీచ రాజకీయాలు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు తనకే టికెట్ ఇచ్చారని తెలిపారు. ఐదు సంవత్సరాలుగా పత్తాలేకుండా పోయి కేవలం ఎన్నికలకు పదిహేను రోజుల ముందు వచ్చి ఏ మొహం పెట్టుకుని వినోద్ ఓట్లు అడుతున్నాడని ఆరోపించారు. తనతో పనులు చేయించుకున్న కొంతమంది నాయకులు అమ్ముడుపోయి కాంగ్రెస్ పార్టీలో చేరారని విమర్శించారు. వినోద్‌కు డబ్బుల బలం ఉంటే తనకు ఆశీర్వాద బలం ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్ పాతబస్తీలోని తాపీమేస్త్రీ వెంకటస్వామి కుమారుడు వినోద్‌కు బెల్లంపల్లి నియోజకవర్గంతో ఏమాత్రం సంబంధం లేదు. హైదరాబాద్ నుంచి వచ్చి చెన్నూర్‌లో పోటీ చేసి మంత్రిగా పనిచేసిన ఆయన ఐదు ఏండ్లలో ఏ ఒక్క గ్రామానికి కూడా వెళ్లలేదని ఆరోపించారు. చెన్నూర్‌లో ఆరు సార్లు పోటీ చేస్తే ఒక్కసారి మాత్రమే గెలిచారని, అక్కడి ప్రజలు తరిమితే ఆయన కన్ను బెల్లంపల్లి మీద పడిందన్నారు. బక్కపలచటి దుర్గం చిన్నయ్యపై సులువుగా గెలుపొందవచ్చని తన మకాం ఇక్కడికి మార్చాడని విమర్శించారు. తొమ్మిదేండ్లలో తాను ఏమైనా తెలియక చేసిన తప్పులుంటే క్షమించి దీవించాలని కోరారు.

ఎంపీ వెంకటేశ్ నేతకాని మాట్లాడుతూ రోడు షోకు వచ్చిన జనాలను చూస్తు ఉంటే ఎన్నికల ర్యాలీలా లేదు, ఎన్నికల ఫలితాల విజయోత్సవ ర్యాలీ లా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ జనాలను చూస్తుంటేనే చిన్నయ్య గెలుపు ఖాయమని అర్థమవుతోందని తెలిపారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. వినోద్‌కు హైదరాబాద్, ఆస్ట్రేలియాలో ఆస్తులు సంపాదించుకున్న వినోద్‌కు ఈ ప్రాంత ఆస్తులపై కన్నుపడిందని విమర్శించారు. వినోద్, వివేక్‌లు చిన్నయ్యను ఇబ్బంది పెట్టేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. చిన్నయ్య ఓట్లు వేసి వినోద్‌కు బుద్ధి చెప్పాలని కోరారు.


బెల్లంపల్లి : రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య


తాండూర్ : కొత్తపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ వెంకటేశ్ నేతకాని

**ఆగం కావద్దు..మోసగాళ్లను నమ్మద్దు..**

తాండూర్, నవంబర్ 28 : బెల్లంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే మన దుర్గం చిన్నయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ ఎన్నికల్లో ఆగమాగం కావద్దని మోసకారులకు అవకాశం ఇవ్వకుండా కారు గుర్తుకు ఓటు వేయాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు దుర్గం వెంకటేశ్ నేతకాని అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లిలో నిర్వహించిన భారీ ప్రచార ర్యాలీలో దుర్గం చిన్నయ్య సతీమణి జయతార, కూతురు టీనాలతో కలిసి ప్రచారం చేశారు. కొత్తపల్లిలో గ్రామస్తులు, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ రెండుసార్లు మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుపొంది మీ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పాడే వ్యక్తిని గెలిపించుకుంటామని అదే స్ఫూర్తితో ఈసారి కూడా మీ బిడ్డగా ఆశీర్వదించి ఆయన గెలుపు కోసం కృషి చేయాలన్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన చిన్నన్నకు ప్రజల కష్టాలు తెలుసు కాబట్టి మీ కష్టాలను తీర్చే మన నాయకుడిని ముచ్చటగా మూడోసారి గెలిపించుకోవాలన్నారు. ఎక్కడో దూర ప్రాంతాల్లో ఏసీ రూముల్లో నివసించే వారికి అవకాశం ఇవ్వద్దని, ఈ ఎన్నికల్లో మీ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కొత్తపల్లి గ్రామాన్ని గత పాలకు పట్టించుకోలేదని, చిన్నయ్య గెలిచిన తర్వాత మీ ఊరుకు బీటీ రోడ్డు వేయించారని తెలిపారు. తాండూర్‌లో అండర్ బ్రిడ్జిల సమస్యను ఢిల్లీలో రైల్వే అధికారులతో మాట్లాడి శాస్వత పరిష్కారంగా ఫ్లైవర్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పెండింగ్ సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన భారీ ర్యాలీలో కూడా వారు పాల్గొని చిన్నయ్య గెలుపు కోసం మీరంతా సైనికుల్లా పనిచేయాలని మీ అభివృద్ధిని కోరుకునే మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే చిన్నయ్య గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూసాల ప్రణయ్ కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, సర్పంచ్ ఏల్పుల రజిత, నాయకులు ఐలి రాజేశం, బాబురావు, ఉప సర్పంచ్ చీర్ల రాజేశం, మాజీ జడ్పీటీసీ మంగపతి సురేశ్ బాబు, నాయకులు మామిడాల రాజేశం, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


తాండూర్ : కొత్తపల్లిలో ప్రచారం చేస్తున్న దుర్గం చిన్నయ్య సతీమణి జయతార

**చివరి రోజు ప్రచార జోరు..**

తాండూర్, నవంబర్ 28 :బోయపల్లిలో బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, సర్పంచ్ భీమ సునీత రాజ్‌కుమార్, ఉప సర్పంచ్ రౌతు వెంకటేశం, సీనియర్ నాయకుడు మాసాడి నారాయణ, మిట్ట వేణుగోపాల్, రుకుం తిరుపతి, రుకుం ప్రసాద్, ఏల్పుల శంకర్, ఇస్తారి, ఇప్ప రాజం, మానపల్లి భీమేశ్, ఇప్ప శివకుమార్, కాసిపేట గ్రామంలో ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తాండూర్‌లో జడ్పీటీసీ సాలిగామ బానయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తాళ్లపల్లి పురుషోత్తం గౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ దత్తాత్రేయరావు, కో ఆప్షన్ సభ్యుడు రహ్మత్‌ఖాన్, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కంపెల చిన్నయ్య, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ గౌస్, నాయకులు జావేద్, బీఆర్ఎస్ తాండూర్ టౌన్ అధ్యక్షుడు ముస్కె సాగర్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గణపతి అంజి, ఉపాధ్యక్షుడు మంథెన శివకృష్ణ, మైనార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అచ్చలాపూర్‌లో ఏఎంసీ డైరెక్టర్ గట్టు సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ దాగాం నారాయణ, సర్పంచ్ దాగాం శంకరమ్మ, ఉప సర్పంచ్ అడ్వాల సత్యనారాయణ, నాయకులు దాగాం పాపయ్య, మాదారంలో సర్పంచ్ ధరావత్ సాగరిక మంగీలాల్, ఉప సర్పంచ్ ఆసియా బేగం, కోల జ్యోతి, దూగుట స్వప్న శ్రీనివాస్, చంద్రకళ రాజేందర్, బోడ సతీశ్, రామగోని మహీదర్‌గౌడ్, సుభాష్, నీలాయిపల్లిలో సర్పంచ్ రాపాక సునీత రమేశ్, బీఆర్ఎస్ నాయకులు, గిరిజన గ్రామాల్లో నర్సాపూర్ ఉప సర్పంచ్ మడావి ప్రభాత్ రావ్, వార్డు సభ్యుడు ఆత్రం కన్నయ్య, బాబు రావ్, గిరిజన నాయకులు తలండి తిరుపతి, టేకం గంగు, తొడసం సోము బీఆర్ఎస్ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు, 24 గంటల కరెంట్, ధరణి పోర్టల్ కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని సూచించారు. దుర్గం చిన్నయ్య కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


కాసిపేట : దేవాపూర్‌లో చిన్నయ్యకు స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

భీమిని, నవంబర్ 27 : భీమిని మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తాండూర్‌లో..**

తాండూర్, నవంబర్ 28 : చౌటపల్లి గ్రామానికి చెందిన గంగాధరి తిరుపతి, ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు, మహిళలతో పాటు యువకులు చౌటపల్లి బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ చాందా సురేశ్, యువ నాయకులు ముధాం రఘు, చునార్కర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోయపల్లి ఎంపీటీసీ, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మ మల్లేశ్, ఏల్పుల శంకర్, ఇప్ప శివకుమార్, మెకార్తి మల్లేశ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**డబ్బుల సంచులతో వచ్చే వారికి బుద్ధి చెప్పాలి**

కాసిపేట, నవంబర్ 28 : బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రజలకు స్థానికంగా ఉండి నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నానని, కాని ఐదేళ్లకోసారి ఎన్నికలప్పుడే డబ్బుల సంచులతో వచ్చి ప్రజలను పశువులను కొన్నట్లు కొనలాని చూసే కాంగ్రెస్ గడ్డం వినోద్‌కు గత ఎన్నికల్లో ఓడించిన విధంగా ఈ ఎన్నికల్లో కూడా తుక్కుగా ఓడించాలని బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. మంగళవారం కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో భారీ రోడ్ షో నిర్వహించారు. గులాబీ దండు 500 బైక్‌లతో భారీ ర్యాలీ చేపట్టారు. ముందుగా ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్యకు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో పర్యటన చేసి నేరుగా ప్రజలను కలిసి తాను చేసిన అభివృద్ధితో పాటు రానున్న రోజుల్లో చేసే పనులపై ప్రజలకు వివరించారు. ప్రజలు భారీగా స్వచ్ఛందంగా తరలిరావడంతో దేవాపూర్ గులాబీ మయమైంది. స్వచ్ఛందంగా ప్రజలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య నీరాజనం పలుకుతూ భారీగా తరలి వచ్చి మద్దతు పలికారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు, నాకు ప్రజలే బలమని, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్ లాంటి వ్యాపారికి నోట్ల కట్టలే బలమని, ఎన్నికల వేళ డబ్బుల సంచులతో వచ్చి ప్రజలను కొనే కుట్రలు చేస్తున్నారని, ఆ కుట్రలను తిప్పికొట్టి మీలో ఒక్కడిని, నిత్యం మీకు అందుబాటులో ఉండే నాకు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏమీ చేయకుండా ఇక్కడి ప్రజలను మాయమాటలు చెప్పి మోసం చేయాలని చూస్తున్నారన్నారు. డబ్బులకు అమ్ముడుపోయిన నాయకులు ఒక వైపు అని, పేదలు ఒక వైపని, ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేస్తామని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రొడ్డ లక్ష్మి, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, ఓసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు తిరుపతిరెడ్డి, మడావి అనంతరావు, సర్ప ంచ్ ఆడె జంగు, వడ్లూరి మల్లేశ్, గడ్డం పురుషోత్తం, అట్టెపల్లి శ్రీనివాస్, రాందాస్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.


**కన్నెపల్లి మండలంలో..**

కన్నెపల్లి, నవంబర్ 28 : దుర్గం చిన్నయ్యను గెలిపించుకుందామని బీఆర్ఎస్ నాయకులు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలున్నారు.

**వేమనపల్లి మండలంలో..**

వేమనపల్లి, నవంబర్ 28 : వేమనపల్లి, గొర్లపల్లి,నీల్వాయి, కేతనపల్లి, ముల్కలపేట, నాగారం,సూరారం, జిల్లెడ, బుయ్యారం గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సహకార సంఘం చైర్మన్ కుబిడె వెంకటేశం, రైతు బంధు సమితి సమితి మండల కో ఆర్డినేటర్ తలండి భీమయ్య, సీనియర్ నాయకులు పురాణం లక్ష్మీకాంత్, లక్ష్మీనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


భీమినిలో ప్రచారం చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు


తాండూర్: బోయపల్లిలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, నాయకులు